వానాకాలం సాగుకు సమాయత్తం

- 30వేల ఎకరాల్లో వరిసాగు అంచనా
- దుక్కులు దున్ని, నారుమడులు సిద్ధం చేసుకుంటున్న రైతులు
- అందుబాటులో విత్తనాలు, ఎరువులు


ముక్తాపూర్‌లో పెరుగుతున్న వరినారు


ట్రాక్టర్‌తో నారుమడి సిద్ధం చేస్తున్న రైతు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మూసీ పరివాహక గ్రామాల్లో వానాకాలం పంటల సాగుకు రైతన్నలు సమాయత్తం అవుతున్నారు. ఇటీవల కురిసిన వానలకు రైతులు రోహిణి కార్తెలోనే దుక్కులు దున్ని నారుమడులను సిద్ధం చేసి నార్లు పోశారు. మరికొందరు రైతులు ఇప్పుడిప్పుడే నార్లు పోసే పనుల్లో నిమగ్నమయ్యారు. రోహిణి కార్తెలో పోసిన నార్లు ప్రస్తుతం ఏపుగా పెరిగడంతో 10–15 రోజుల్లో నాట్లు వేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. కాగా వానాకాలంలో మండల వ్యాప్తంగా 30వేల ఎకరాలలో వరిసాగు, 250 ఎకరాలలో కూరగాయలు, 300 ఎకరాలలో పత్తి సాగవుతుందని వ్యవసాయాధికారులు అంచనాలు రూపొందించారు. సాగు ప్రణాళిక అనుగుణంగా పీఏసీఎస్‌లు, మన గ్రోమోర్, లైసెన్స్‌డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచారు. కాగా 500 మెట్రిక్ టన్నుల యూరియా, 700 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు.

పిలాయిపల్లి కాలువ ఆయకట్టులో ఆలస్యం..

పిలాయిపల్లి కాలువ ద్వారా సాగునీటిని బంద్ చేసి గత 15 రోజులుగా మండలంలోని జగత్‌పల్లి గ్రామ సమీపంలో పిలాయిపల్లి కాలువ మరమ్మతులు చేస్తున్నారు. మరమ్మతులు పూర్తి చేసి ఈ నెలాఖరు వరకు సాగునీరందిస్తామని అధికారులు చెబుతున్నారు. దీం తో పిలాయిపల్లి కాలువ ఆయకట్టులో సాగు పనులు ఆలస్యంగా ప్రారంభంకానున్నాయి.

వరినారు సస్యరక్షణ చర్యలు ఇలా..

రైతులు నాట్లు వేసుకునేటప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నాట్లు వేసుకొనేటప్పుడు వరికొనలు తుంచి నాట్లు వేసుకుంటే నటపిప్పి, ఉల్లికోడు, నామాల పురుగు, రసం పీల్చు పురుగునుంచి కాపాడుకోవచ్చునని పేర్కొంటున్నారు. నారుపోసిన 25 రోజుల్లోనే నాట్లు వేసుకుంటే మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. మూసీ పరివాహకంలో ఎకరానికి ఒక డీఏపీ బస్తా వేసుకుంటే సరిపోతుందని గట్టి తాలు నివారణకు తప్పనిసరిగా ఎకరాకు 50కిలోల భాస్వరం వేసుకోవాలని సూచిస్తున్నారు.

30వేల ఎకరాల్లో వరిసాగు

రైతులు లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రసీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి. వానాకాలంలో 30వేల ఎకరాల వరిసాగవుతుందని అంచనా వేసి అందుకనుగుణంగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాం. మొలకశాతం చూసుకొన్న తరువాతనే రైతులు నార్లు పోసుకోవాలి. 25రోజుల్లో నాట్లు వేసుకోవాలి. పోటాషియం లోపం వల్ల గట్టితాలు వస్తుంది. దీని నివారణకు దుక్కుల్లో 25కిలోలు, చిరుపొట్ట దశలో మరో 25కిలోల పోటాషియం వేసుకోవాలి.

– శైలజ, మండల వ్యవసాయాధికారిణి, భూదాన్‌పోచంపల్లి

క్లుప్తంగా

మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే సామేల్


మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మంత్రి సీతక్కను ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్ కలిశారు. గ్రామీణ రోడ్లకు నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో హైదరాబాద్‌లోని ఉషోదయ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్ : కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిన రైతులు రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ నెల 18వ తేదీలోపు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. సూచించారు. రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్‌లను తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు.

వలిగొండ : కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులతో పాటు గతంలో పట్టా తీసుకుని రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోనిర రైతులు ఈ నెల 19లోపు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

భూదాన్‌పోచంపల్లి : క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 17న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ పి. ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాడింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్స్ రన్నింగ్, 6.10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, మెడికల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 1 సెప్టెంబర్ 2016 నుంచి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించి ఉండాలన్నారు.

ఆలేరు : క్రీడా పాఠశాలలో ప్రవేశాలకుఈ నెల 18వ తేదీన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఆలేరు ఎంఈఓ ఎర్రలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు అర్హత సాధిస్తారని తెలిపారు. వివరించారు. 1.9.2016 నుంచి 31.8.2017 మధ్య జన్మించిన 3వ తరగతి పూర్తి చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ సెల్ నంబర్ 9000989671ను సంప్రదించాలని కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద తన సొంత డబ్బులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరవెల్లి, బండసోమారం, చందుపట్ల గ్రామాల మాజీ సర్పంచ్‌లు కల్పనశ్రీనివాస్‌చారి, వల్లందాస్ ఆదినారాయణ, నానం పద్మకృష్ణ, నాయకులు రేగు శ్రీశైలం, సోకం రాజశేఖర్, సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరిటౌన్ : ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షుడు జగన్‌మోహన్ ప్రసాద్, ఖదీర్, శ్రీనివాస్, శశికాంత్ గౌడ్, కె . సిద్దేశ్వర్, శ్రీనివాస్, పవన్, ఆనంద్ పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేశారు. చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

బీసీల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తాం

చౌటుప్పల్ : బీసీల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తామని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్, వ్యవస్థాపక సభ్యుడు వడ్డేపల్లి దశరథ్‌సాగర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఆదివారం మన ఆలోచన సాధన సమితి నూతన జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీకూరి వెంకటేశం, సురేష్, రఘురామ్, జనార్ధన్, శ్రీనివాస్, శివకుమార్, కుమార్, శివ, లింగస్వామి,మల్లేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

వలిగొండ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పులిగిల్లలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న ఎంపీడీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, చీరిక శ్రీశైలం రెడ్డి, ఈర్లపెల్లి ముత్యాలు, తుర్కపెల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, కందాడి సత్తిరెడ్డి, కల్కురి ముత్యాలు, దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టపై గుంతలు పూడ్చివేత


గుంతలు పూడుస్తున్న గ్రామస్తులు

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామం శివారులోని చెరువు కట్టపై ప్రయాణికులు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఆదివారం ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంత సుధాకర్ సహకారంతో గ్రామస్తులు గుంతలను పూడ్చారు. కార్యక్రమంలో బాలనర్సయ్య, బడె ఎల్లయ్య, మునిగడప కనకయ్య, చెట్కూరి గౌరయ్య, రాజిరెడ్డి, శాగ నవీన్, బొడ్డు సురేష్, మధు, నరేష్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానాకు రిఫ్రిజిరేటర్ బహూకరణ


రిఫ్రిజిరేటర్ అందజేస్తున్న దాతలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌కు 2010–11 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అమనగంటి నరేష్ జ్ఞాపకార్థం రిఫ్రిజిరేటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో గల శివశక్తి షిరిడి సాయి అనుగ్రహ మహాపీఠంలో ఆదివారం సిద్ధ గురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దండోరా జెండా ఎగురవేయాలి

ఆలేరురూరల్ : జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో దండోరా జెండా ఎగురవేయాలని ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 30ఏళ్ల కాలంలో సమస్త పీడిత అణగారిన వర్గాలకు దండోర జెండా అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు మంద శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డి.రామకృష్ణ, ఎర్రగుంట ప్రభాకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

సీసీరోడ్ల పరిశీలన

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో ఇటీవల నిర్మించిన సీసీరోడ్లను ఆదివారం బీజేపీ నాయకులు పరిశీలించారు. సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్, ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రాజాపేట : మాట్లాడుతున్న బొట్టు అబ్బయ్య


ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న పూజారి కుమార స్వామి

రాజాపేట : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర మండల కన్వీనర్ దాచేపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, పట్టణ అధ్యక్షుడు సదన బోయిన శంకర్, ప్రధాన కార్యదర్శులు యర్ర గొకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, బూర్గు శేకర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు బిర్రు సురేష్, సోమసాని చంద్రమోహన్, చిగుళ్ల బీరయ్య, కాసోజు సంపత్, చింతం వేణు, కాకళ్ల నవీన్,కోన్నే విజయ్,పూస రాజు, బొంగోని నర్సయ్య, గవ్వల సిద్దేశ్వర్, రామిడి రాంరెడ్డి, గణేష్ నాయక్, పెంట నాగరాజు,మార్క శివ, సంతోష్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో అన్నిరంగాల్లో దేశం అభివృద్ధి

ఆలేరురూరల్ : ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేషత్వం, అమరేందర్, యాదగిరి, కిషన్, అర్చన, బైరి మహేందర్, అమరేందర్, సారయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి, అంజయ్య, పరుశరాములు, భాస్కర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఆస్పత్రిస్థాయిని వంద పడకలకు పెంచాలి


మాట్లాడుతున్న పెంటయ్య

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రి స్థాయిని పెంచడంతో పాటు ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆస్పత్రి స్థాయిని పెంచాలని కోరుతూ ఈనెల 18న చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, గొరిగె సోములు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, తొల్పునూరి శ్రీనివాస్, మునుకుంట్ల లెనిన్, గంటెపాక శివ, పులి భిక్షం, గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు, మెట్టు శ్రవన్, రామచంద్రం, కొమ్ము అంజమ్మ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సీపీఐ పట్టణ మహా సభను నిర్వహించారు. అనంతరం పట్టణ కార్యదర్శిగా మిర్యాల కృష్ణమూర్తి, సహాయకార్యదర్శిగా మూశం శివతో పాటు మరో 9 మంది కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్కంటి సాయిరెడ్డి, మండల కార్యదర్శి గోడశ్ల నాగభూషణం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పబ్బు యాదయ్య, మాజీ కార్యదర్శి బీమగాని నర్సింహ, ముసునూరి రాములు, కొమ్ము బాల్‌నర్సింహ, వలందాస్ సోమయ్య, రాంచంద్రం, నర్సింహ, శ్రీశైలం, మైసయ్య, నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన రాంగాళ్ల కవిత ఇటీవల మృతి చెందింది. ఆదివారం జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ. 5వేల అందజేశారు. మండలంలోని దూదివెంకటాపురం గ్రామానికి చెందిన బీమగాని రాజయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి గ్రామానికి చెందిన ఇరుగుదిండ్ల వెంకటేశం 50కేజీల బియ్యాన్ని అందజేశారు.

అండర్‌పాస్ రోడ్డు ప్రారంభించాలి

భువనగిరిటౌన్ : అర్బన్ కాలనీకి వెళ్లే అండర్ పాస్ రోడ్డును ప్రారంభించాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రియాజ్ డిమాండ్ చేశారు. అండర్ పాస్ వద్ద హైట్ గేజ్ నిర్మాణ పనులు పూర్తి చేసి రోడ్డును ప్రారంభించాలని కోరుతూ ఆదివారం అర్బన్‌కాలనీవాసులతో కలిసి దక్షిణ రైల్వే మండలి జనరల్ మేనేజర్‌కు ఉత్తరాలు పోస్టు చేశారు. కార్యక్రమంలో అర్బన్ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు ఎండీ సాజిద్, ఎండీ సోహెల్, రాధారపు తరుణ్, రాధారపు పవన్, తాళ్లపల్లి హరీష్ కుమార్, ఏపూరి శివ చైతన్య, కొండోజు అరవింద్ చారి, అమన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా రాంరెడ్డి

రాజాపేట : మండలంలోని జాల గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రైతులు గుంటి మధుసూదర్‌రెడ్డి, కొన్యాల మల్లారెడ్డి, ఠాకూర్ బీకాంసింగ్, నర్సింహ రెడ్డి, కొల్లూరి ఆంజనేయలు, కనకయ్య, సాయిలు, ప్రభాకర్‌రెడ్డి, వెంకటయ్య, మహేందర్‌రెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

రైల్వే పట్టాలపై ప్రమాదకరంగా..


ప్రమాదకరంగా రైల్వే ట్రాక్ దాటుతున్న ప్రయాణికులు

భువనగిరిటౌన్ : రైలు పట్టాలపై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న ..ప్రజలు మా త్రం రైల్వే ట్రాకులపై ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తూనే ఉన్నారు. భువనగిరి రైల్వే స్టేషన్‌లో ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు వెళ్లేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించడం లేదు. నడుచుకుంటూ రైల్వే ట్రాకును దాటి అవతలివైపు గల ప్లాట్‌ఫాంకు వెళ్తున్నారు. ప్లాట్‌ఫాంపై పర్యవేక్షణ అధికారులు లేకపోవడంతోనే ప్రయాణికులు రైలు పట్టాలు దాటుతున్నారని ప లు ఆరోపణలు ఉన్నాయి. రైల్వే అధికారులు స్పందించి ప్రయాణికులు రైలు పట్టాలు దాటకుండా చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సామాజిక సేవలో వాసవీ క్లబ్ ముందంజ


బెంచీలను అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

భువనగిరి : సామాజిక సేవలో వాసవీ క్లబ్ ముందంజలో ఉంటుందని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి సంతోష్‌కుమార్ అన్నారు. ఆదివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రిజర్వ్ పోలీస్ క్వార్టర్ వద్ద సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలోని గోశాలకు దాన బస్తాలు, కూరగాయాలు, పండ్లను పంపిణీ చేశారు. అ చెప్పులు కుట్టుకునే వారికి గొడుగులు అందజేసిన రావుల సత్యనారాయణ, బర్ల అంజయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డీనేటర్ మిరియాల వెంకటేశ్వర్లు, తాటిపల్లి రవీందర్, ఆకుల రమేష్, బిజ్జాల మహేష్ కుమార్, బచ్చు రమేష్, జంగాల హనుమంతరావు, రిషికేష్, మనోహార్, వెంకటేశ్వర్లు, రవికుమార్, రాములు, పాలకుర్తి వేణుమాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని క్షౌ ర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదం విష్ణు అన్నారు. ఈ నెల 17న హైదరాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ పథకం కేటగిరీ ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ 4కు మార్పు చేయాలన్నారు. మోడ్రన్ సెలూన్స్ ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన నాయీబ్రాహ్మణులకు ఫించన్లు, రాజీవ్‌యువ వికాస పథకం ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతల ఓంప్రకాశ్, రవీందర్, శ్రీధర్, భాస్కర్, నవీన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు గొల్లకురుమలు ఐక్యంగా ఉద్యమించాలి


మాట్లాడుతున్న దయ్యాల నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : గొల్ల కురుమలు తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో 342 మంది గొల్లకురుమలు గొర్రెల పంపిణీ పథకంలో డీడీ కట్టారని వారికి నేటికీ గొర్రెలను పంపిణీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డైరెక్టర్ బండారు నర్సింహ, జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీశైలం, నెల్లికంటి జంగయ్య, తంగెళ్ల బుచ్చయ్య, చంద్రయ్య, మల్లయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

గుండాల : బీఆర్ఎస్ యాదగిరి గుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, మచ్చ చెన్నారెడ్డి, సంగి బాల కొమురయ్య, అట్ల రంజిత్‌రెడ్డి, దయాకర్, అన్నెపర్తి భిక్షం , రమేష్, నాగరాజు, నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు భాస్కర్‌గౌడ్, నాగిర్తి జనార్ధన్‌రెడ్డి, సంతోష్ గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, నాగిర్తి గోపాల్ రెడ్డి, కాకల్ల ఉపేందర్, మోత్కుపల్లి బాలకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేయడం తగదు

ఆలేరు : బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యను అరెస్టు చేయడం తగదని ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా అమరణ నిరాహార దీక్ష చేస్తున్న వెంకటయ్యను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గ్యాదపాక నాగరాజు, పంతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం

రామన్నపేట : యాదగిరిగుట్టకు మంజూరైన మెడికల్ కళాశాలను మొదట ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలని ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం అన్నారు. యాదగిరిగుట్టలో అరెస్టు చేసి రామన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన బీఆర్ఎస్ నాయకులను స్థానిక నాయకులు కలిసి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో కమ్మంపాటి శ్రీనివాస్, సాల్వేరు అశోక్, ఎస్‌కే చాంద్, ఎండీ ఆమేర్, జాద సంతోష్, వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, నరసింహ, సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు అలుగు రెయిలింగ్ ధ్వంసం


చెరువు అలుగులో పూర్తిగా ధ్వంసమైన రెయిలింగ్


కూలుతున్న రెయిలింగ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి చెరువు అలుగు రెయిలింగ్ పూర్తిగా ధ్వంసమైంది. రెయిలింగ్ నిర్మాణం నాసిరకంగా చేపట్టడంతో వరద ఉధృతికి రెయిలింగ్ కొట్టుకుపోయింది. భారీ వర్షాలు కురిస్తే కాలువ కోతకు గురై చెరువు కింద ఉన్న పంట పొలాలు మునిగి నష్టపోయే ప్రమాదం ఉంది. దీనికితోడు అలుగు పారే కాలువ రాళ్లు, మట్టి, చెట్లతో పూడుకుపోయింది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి రె యిలింగ్ గోడను నిర్మించి, కాలువ మరమ్మతులు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ముమ్మరంగా మినీట్యాంక్ బండ్ పనులు


కొనసాగుతున్న చెరువు కట్ట వెడల్పు పనులు

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని పెద్ద చెరువును మినీట్యాంక్ బండ్‌గా మార్చేందుకు హెచ్ఎండీఏ నుంచి రూ. 9.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో మినీట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వారం రోజులుగా చెరువుకట్టను వెడల్పు చేసే పనులు చేపడుతున్నారు. మినీట్యాంక్ బండ్ పనులు ముమ్మరంగా సాగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.